అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
బుధవారం 27, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :250 | పేజీలు :05

## ఖర్చుల అంచనాలు తెలపండి

భద్రకాళీ చెరువు పూడికతీత పనుల్లో వేగం పెంచాలి

హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

05



## కత్తితో పొడిచి దారుణ హత్య



- మహాదేవపూర్ మండలంలో ఘటన
- మృతుడు హార్వెస్టర్ యజమాని

02

# ఆపండి..

- నిర్మల్ జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేత
- తెలంగాణ సర్కార్ కీలక ఆదేశాలు
- గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనుమతులపై పునః సమీక్ష..

03

# కేటీఆర్ భ్రమలో బతుకుతున్నడు



- కాంగ్రెస్‌తో టచ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు

03



## డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలి

- మాదకద్రవ్యాల నిరోధానికి కృషిచేయాలి
- అధికారులకు కలెక్టర్ సత్య శారద దిశానిర్దేశం

03

## పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి



- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- హన్మకొండ ఆర్డీఓ రమేశ్ రాథోడ్
- ఐనవోలు కేజీబీవీ హాస్టల్‌లో తనిఖీలు..

05

అక్షరదర్బార్, నిఘా విభాగం : భూములకు విలువ పెరగడంతో వరంగల్ మహానగరంలో సర్కార్ జాగలకు రక్షణ లేకుండా పోతుంది. భూ కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలపై కన్నేసి ఆక్రమిస్తున్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి వాటిని తమ వశం చేసుకుంటున్నారు. అవసరమైతే పక్కన ఉన్న పట్టా భూముల సర్వే నెంబర్లను పేర్కొంటూ తమ పేర రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు కబ్జాదారులకు తమ వంతు హెల్ప్ చేస్తున్నారు. దీంతో ఇక్కడ విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఎక్కడో మారుమూలన కాదు నగర నడిబొడ్డున హనుమకొండ వడ్డేపల్లి వద్ద మెయిన్ రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలం కూడా మాయం కావడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. స్థానికులు బతుకమ్మ బండగా పిలుచుకున్న ఇక్కడి విలువైన 33 గుంటల ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైంది. ప్రస్తుతం ఇక్కడ చదరపు గజం స్థలం విలువ మార్కెట్ లో సుమారు రూ.70 వేలకు పైగా పలుకుతున్నట్లు తెలిసింది. అంటే ఈ లెక్కన రూ.కోట్ల ప్రభుత్వ భూమిని కబ్జాదారులు అధికారుల సహకారంతో దర్జాగా మింగేశారు. కొందరు అధికారుల సాక్షిగా జరిగిన ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణ, అక్రమ కట్టడాలు, రిజిస్ట్రేషన్ బాగోతంపై రేపటి సంచికలో మరిన్ని వివరాలు.

02

- హనుమకొండ వడ్డేపల్లి వద్ద ప్రభుత్వ భూమి ఆక్రమణ
- 33 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నట్లు చెబుతున్న రెవెన్యూ రికార్డులు
- గతంలో కొందరు అక్రమ కట్టడాలు చేపట్టగా ప్రభుత్వ స్థలమని బోర్డు పెట్టిన అధికారులు
- ఈ స్థలం వద్ద సిమెంట్ దిమ్మెలూ నిర్మించిన మున్సిపల్ శాఖ
- కొన్నేళ్ల క్రితం మాయమైన ప్రభుత్వ స్థలమనే బోర్డు, దిమ్మలు
- క్రమేణ సర్కారు జాగాలో వెలిసిన అక్రమ కట్టడాలు, జరిగిన రిజిస్ట్రేషన్లు
- రూ.కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా... ఆక్రమణదారులకు కొందరు అధికారుల హెల్ప్



మరిన్ని వివరాలు రేపటి సంచికలో

# మింగేశారు!

## నగర నడిబొడ్డున బతుకమ్మ బండ కబ్జా



మరిన్ని వివరాలు రేపటి సంచికలో

# కళాశాలలో కీచకుడు

- తోటి అధ్యాపకురాలిపై లైంగిక వేధింపులు
- హన్మకొండ జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో ఘటన
- ఉన్నతాధికారులకు బాధితురాలి ఫిర్యాదు

- గతంలోనూ మహిళా ఉద్యోగిపై వేధింపులు
- అధ్యాపకుడి అనుకూలంగా అధికారుల వ్యవహారం
- అందరికీ మామూళ్లతో సరిపెట్టిన లెక్చరర్ !
- వెలుగులోకి వస్తున్న అధ్యాపకుడి లీలలు...

02

బుధవారం
27.11.2024
www.aksharadarbar.com


అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# మింగేశారు!

## నగర నడిబొడ్డున బతుకమ్మ బండ కబ్జా

- హనుమకొండ వడ్డేపల్లి వద్ద ప్రభుత్వ భూమి ఆక్రమణ
- 33 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నట్లు చెబుతున్న రెవెన్యూ రికార్డులు
- గతంలో కొందరు అక్రమ కట్టడాలు చేపట్టగా ప్రభుత్వ స్థలమని బోర్డు పెట్టిన అధికారులు
- ఈ స్థలం వద్ద సిమెంట్ దిమ్మెలూ నిర్మించిన మున్సిపల్ శాఖ
- కొన్నేళ్ల క్రితం మాయమైన ప్రభుత్వ స్థలమనే బోర్డు, దిమ్మలు
- క్రమేణ సర్కారు జాగాలో వెలిసిన అక్రమ కట్టడాలు, జరిగిన రిజిస్ట్రేషన్లు
- రూ.కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా... ఆక్రమణదారులకు కొందరు అధికారుల హెల్ప్



**అక్షరదర్బార్, నిఘా విభాగం :**
భూములకు విలువ పెరగడంతో వరంగల్ మహానగరంలో సర్కార్ జాగలకు రక్షణ లేకుండా పోతుంది. భూకబ్జాదారులు ప్రభుత్వ స్థలాలపై కన్నేసి ఆక్రమిస్తున్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి వాటిని తమ వశం చేసుకుంటున్నారు. అవసరమైతే పక్కన ఉన్న పట్టా భూముల సర్వే నెంబర్లను పేర్కొంటూ తమ పేర రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు కబ్జాదారులకు తమ వంతు హెల్ప్ చేస్తున్నారు. దీంతో ఇక్కడ విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఎక్కడో మారుమూలన కాదు నగర నడిబొడ్డున హనుమకొండ వడ్డేపల్లి వద్ద మెయిన్ రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలం కూడా మాయం కావడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. స్థానికులు బతుకమ్మ బండగా పిలుచుకున్న ఇక్కడి విలువైన ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైంది. రెవెన్యూ శాఖ రికార్డుల ప్రకారం వడ్డేపల్లి వద్ద ఓ సర్వే నెంబర్ లో కాజీపేట– కేయూసీ వందఫీట్ల రోడ్డును ఆనుకొని 33 గుంటల ప్రభుత్వ భూమి ఉండేది. శివాలయం వద్ద ఉన్న ఈ స్థలంలో స్థానిక మహిళలు గతంలో బతుకమ్మ ఆడారు. దీంతో ఈ ప్రభుత్వ భూమికి బతుకమ్మ బండగా స్థానికంగా ప్రచారంలో ఉంది. పదేళ్ల క్రితం కొందరు ఈ ప్రభుత్వ స్థలంలో కొంత జాగా ఆక్రమించి కట్టడాలు మొదలుపెట్టగా అప్పట్లో హనుమకొండ మండల రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి అడ్డుకున్నారు. అంతేకాదు ఇది ప్రభుత్వ స్థలమని ఈ సర్కారు భూమిలో బోర్డు కూడా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొన్నేళ్లకు ఈ బోర్డు మాయమైంది. ఇదే కాదు అంతకుముందు మున్సిపల్ అధికారులు ఈ ప్రభుత్వ స్థలం వద్ద సిమెంట్ తో నిర్మించిన దిమ్మెలూ కనిపించకుండా పోయాయి. ప్రస్తుతం ఈ స్థలంలో ఒకవైపున అక్రమ కట్టడాలు వెలిశాయి. కబ్జాదారులు ఈ సర్కారు జాగలో కొంత తమ మనుషుల పేర రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తి చేసినట్లు సమాచారం. ఇంత జరుగుతుంటే అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహించినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇక్కడ చదరపు గజం స్థలం విలువ మార్కెట్ లో సుమారు రూ.70 వేలకు పైగా పలుకుతున్నట్లు తెలిసింది. అంటే ఈ లెక్కన రూ.కోట్ల ప్రభుత్వ భూమిని కబ్జాదారులు అధికారుల సహకారంతో దర్జాగా మింగేశారు. కొందరు అధికారుల సాక్షిగా జరిగిన ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణ, అక్రమ కట్టడాలు, రిజిస్ట్రేషన్ బాగోతంపై రేపటి సంచికలో మరిన్ని వివరాలు.



కళాశాలలో
# కీచకుడు

- తోటి అధ్యాపకురాలిపై లైంగిక వేధింపులు
- హన్మకొండ జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో ఘటన
- ఉన్నతాధికారులకు బాధితురాలి ఫిర్యాదు
- గతంలోనూ మహిళా ఉద్యోగిపై వేధింపులు
- అధ్యాపకుడి అనుకూలంగా అధికారుల వ్యవహారం
- అందరికీ మామూళ్లతో సరిపెట్టిన లెక్చరర్ !
- వెలుగులోకి వస్తున్న అధ్యాపకుడి లీలలు...
- అతడి చేష్టలు ఘోరంగానే ...

రేపటి కథనంలో..!

**అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి:**
హన్మకొండ జిల్లాలోని ఓ ప్రభుత్వ కళాశాలలో కీచకుడి వ్యవహారం బయటపడింది. తోటి మహిళా అధ్యాపకురాలిపై కన్నేసిన లెక్చరర్ కొన్నాళ్లుగా వేధింపులకు పాల్పడుతు న్నట్లు సమాచారం. తనపై వేధింపులకు పాల్పడుతున్నట్లుగా మహిళా అధ్యాపకురాలు ఉన్నతాధికా రులకు ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. దీంతో సదరు అధ్యాపకుడి లీలలు ఒక్కొక్కటిగా బట్టబయలవుతున్నాయి. కళాశాలకు మద్యంసేవించి దర్జాగా వస్తాడనే పేరున్న లెక్చరర్‌కు ఇక్కడి అధికారులుసైతం వత్తాసు పలుకుతుండటం అనుమానాలకు తావిస్తోంది. తీవ్రమైన లైంగిక ఆరోపణల తర్వాత కూడా ఆయనకు కళాశాలలో అధికారుల నుంచి రాచమర్యాదలు దక్కడం విస్మయం కలిగిస్తోంది. గతంలోనూ కళాశాలలో పనిచేసే ఓ మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు సమాచారం.

### సెటిల్ మెంట్..

అయితే బాధితురాలు కళాశాల అధికారులకు ఫిర్యాదు చేయడంతో కొంతమంది సంఘం నేతలు.. ఎంటరై ఇటు కళాశాల అధికారులకు.. అటు విద్యార్థి సంఘాల నేతలకు మామూళ్లతో మర్యాదలు చేసి.. విషయాన్ని సద్దుమణిగేలా చేసినట్లుగా తెలుస్తోంది. ఈ విషయం బయటకు పొక్కకుండా అధికారులు కూడా సదరు లెక్చరర్‌కు మద్దతుగా నిలిచినట్లు సమాచారం. జరిగిందేదో.. జరిగిపోయింది..! అంటూ సదరు మహిళా ఉద్యోగిని ప్రలోభాలకు గురిచేసి.. అధికారులకు అందజేసిన ఫిర్యాదును వాపస్ తీసుకునేలా చేసినట్లు సమాచారం. మొత్తంగా లైంగిక వేధింపులకు పాల్పడిన లెక్చరర్‌పై చర్యలు తీసుకోవాల్సిన అధికారగణమంతా కూడా ప్రబుద్ధుడికే అండగా నిలవడం గమనార్హం. విద్యాబుద్ధులు చెప్పే ప్రబుద్ధుడి వంకర లీలలు పూర్తి వివరాలు రేపటి సంచికలో..

## రక్షణ లోకల్ ఆటో వెల్ఫేర్ కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా మంగళపల్లి ప్రసాద్



అక్షర దర్బార్,తొర్రూరు : రక్షణ లోకల్ ఆటో వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నికలు బుధవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో శాంతియుతంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మంగళపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శిగా గుండాల రంజిత్, కోశాధికారిగా వేల్పుల వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా గద్దల సతీష్, ఎర్రబెల్లి అశోక్, ప్రవీణ్, గణేష్, మధుకర్, వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ..ఈ ఎన్నికలు సమగ్ర చర్చల తర్వాత సభ్యుల మధ్య ఏకాభిప్రాయంతో జరుపుకున్నామని, నూతన కమిటీ, రక్షణ లోకల్ ఆటో వెల్ఫేర్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## కత్తితో పొడిచి దారుణ హత్య

- మహాదేవపూర్ మండలంలో ఘటన
- మృతుడు హార్వెస్టర్ యజమాని



అక్షరదర్బార్, మహాదేవపూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దారుణ హత్య జరిగింది. హంతకులు కత్తులతో పొడిచి హార్వెస్టర్ యజమానిని చంపారు. మహాదేవపూర్ మండలంలోని సండ్రుపల్లి గ్రామం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... పొరుగున ఉన్న మంచిర్యాల జిల్లాలోని కొమ్మెర గ్రామానికి చెందిన ముత్యాల శ్రీకాంత్ గౌడ్ వరి కోతల కోసం తన హార్వెస్టర్ మిషన్ తో మహాదేవపూర్ మండలానికి చేరుకున్నాడు. బుధవారం సాయంత్రం సండ్రుపల్లి వద్ద శ్రీకాంత్ గౌడ్ తన హార్వెస్టర్ తో వరి కోస్తుండగా బైకు పై ఇద్దరు వ్యక్తులు వచ్చారు. శ్రీకాంత్ గౌడ్ పై దాడి చేసి తమ వద్ద ఉన్న కత్తితో పొడిచారు. ఆ సమయంలో సంఘటన స్థలం వద్ద ఉన్న హార్వెస్టర్ డ్రైవర్ ఒకరు ఆ ఇద్దరు వ్యక్తుల బైకు తాళం చెవి తీసుకొని గ్రామంలోకి చేరుకున్నారు. సమాచారం తెలియగానే గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకునే సరికి హంతకులు బైకును వదిలేసి పారిపోయారు. తీవ్ర గాయాల పాలైన శ్రీకాంత్ గౌడ్ మృతి చెందాడు. కాళేశ్వరం ఎస్సై చక్రపాణి తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. హార్వెస్టర్ యజమాని హత్య స్థానికంగా సంచలనం కలిగించింది.



# ఆరు నెలలుగా అందని జీతాలు..!

- ఎదురు చూస్తున్న జీపీ సిబ్బంది
- ఇల్లు గడవక అప్పులపాలు
- కేసముద్రం పరిధిలో 211 మంది గ్రామ పంచాయతీ సిబ్బంది
- వేతనాలు విడుదల చేయాలని కార్మికుల వేడుకోలు

అక్షర దర్బార్,కేసముద్రం : దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే అంటారు. ప్రతి గ్రామ వికాసం వెనుక,అభివృద్ధి వెనుక.. పాలకులది ఎంత పాత్ర ఉంటుందో.. పాలకులు చెప్పింది చేసే సిబ్బందిది అంతకంటే ఎక్కువ పాత్రే ఉంటుందనడంలో సందేహం లేదు.నెలనెల జీతాలు వచ్చినా రాకున్నా.. క్రమం తప్పకుండా రోజూ పొద్దునే గ్రామాల్లో వర్క్ చేసే సిబ్బంది కృషి గ్రామ అభివృద్ధిలో క్రియాశీలకమైన పాత్రే అని చెప్పాలి.అలాంటి శ్రామికులకు ఆరునెలలుగా జీతాలు రాకుంటే వారి పరిస్థితి ఎలా ఉంటుందనేది వర్ణనాతీతంగా ఉంది.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలలో 211 మంది గ్రామ పంచాయతీ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.వీరికి ఆరు నెలలుగా ప్రభుత్వం నుంచి జీతాలే రావడం లేదు. దీంతో వారి జీవనం కష్టాల భరితంగా మారింది.ఇల్లు గడవక.. వేరే పనికి వెళ్లలేక... పై అధికారులను అడగలేక ఎటు తోయని సందిగ్దంలో పంచాయతీ సిబ్బంది శ్రామికులు ఉన్నారు.ఉదయం లేసింది మొదలు.. గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు చేస్తూ వారు ఉద్యోగంలోకి దిగుతారు.గ్రామంలోని అన్ని వీధులు తిరిగి చెత్తను సేకరించి.. దాన్ని డంపింగ్ యార్డుకు తరలిస్తారు.అనంతరం.. గ్రామంలో పారిశుధ్య నివారణకు వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ వేయడం, రహదారులపై చెత్త చెదారం లేకుండ ఊడ్చడం లాంటి పనులు చేస్తారు.పంచాయతీ పరిధిలో ఎక్కడైన నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడితే.. వీరే దగ్గరుండి మరి సమస్యను పరిష్కరించి నీటి సరఫరా అయ్యేందుకు శ్రమిస్తారు.ఇలా ప్రత్యక్షంగా అనేక పనుల్లో వారు నిమగ్నమవుతారు.ఇళ్ల వదిలి వచ్చింది మొదలు.. పొద్దుగూకితే కానీ ..ఇంటికి వెళ్లని పరిస్థితి.ఇలాంటి శ్రామికులకు ప్రభుత్వం నుంచి జీతాలు రాక నానా అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు నెలలుగా జీతాలు విడదల చేయడం లేదని.దీంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని కార్మికులు చెప్తున్నారు. పై అధికారులను అడగినా.. ప్రభుత్వం నుంచి వేతనాలు రాలేదనే విషయాన్ని తెలియజేస్తున్నారని చెపుతున్నారు. ఇళ్లు గడవక... పిల్లల చదవుల ఫీజులు కట్టలేక.. కనీస అవసరాలకు కూడా డబ్బులు లేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు రిలీజ్ చేయాలని కోరుతున్నారు...

**జీతాలు రాక ఇల్లు గడవడం కష్టమవుతోంది**

**- కందిపాటి నాగరాజు, జీపీ సిబ్బంది**



ఆరు నెలలుగా జీతాలు రావడం లేదు.దీంతో ఇల్లు గడవక నరకం అనుభవిస్తున్నాం. సమగ్ర సర్వే జరపడానికి ప్రతి మండలానికి సుమారు లక్ష చొప్పున నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది.కానీ మాకు జీతాలు ఇవ్వడానికి మాత్రం ప్రభుత్వం ఖజానా ఖాళీ అనడం సిగ్గుచేటు.గత ప్రభుత్వంలో అవస్థలు ప్రస్తుత ప్రభుత్వంలో కూడా అవస్థలేనా.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిబ్బందికి జీతాలను విడుదల చేయాలి..



# పనులు ఆపండి..

- నిర్మల్ జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేత
- తెలంగాణ సర్కార్ కీలక ఆదేశాలు
- గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనుమతులపై పునః సమీక్ష..

అక్షరదర్బార్, నిర్మల్ : నిర్మల్ జిల్లా దిలావర్పూర్లో ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇథనాల్ పరిశ్రమ అనుమతులు, పరతులు, స్థానికుల ఆందోళనపై నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్కు నివేదిక ఇచ్చారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనుమతులను పునః సమీక్షించాలని సర్కారు నిర్ణయించింది. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని స్థానికంగా ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. అవసరమైతే పరిశ్రమ అనుమతులను రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. తాజాగా ప్రభుత్వ సూచనల మేరకు ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

**కొన్ని నెలలుగా నిరసనలు ..**

నిర్మల్ జిల్లా దిలావర్పూర్లో నూతనంగా నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని కొన్ని నెలలుగా స్థానికులు నిరసనలు తెలుపుతున్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే తమ పంట పొలాలతోపాటుపాటు అక్కడి పర్యావరణంసైతం దెబ్బతింటుందని గ్రామస్తులు వాపోయారు. నిరసనలో చిన్నారులు, వృద్ధులు మహిళలు సైతం పాల్గొన్నారు. ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈక్రమంలోనే ప్రభుత్వం స్పందించి పనులు నిలిపివేయాలని ఆదేశించడంతో ప్రస్తుతానికి ఆందోళన విరమించారు.

# కేటీఆర్ భ్రమలో బతుకుతున్నడు

- కాంగ్రెస్ తో టచ్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



అక్షరదర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ భ్రమల్లో బతుకుతున్నారని మండిపడ్డారు. బుధవారం గాంధీ భవన్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో.. ఎందుకు మాట్లాడుతున్నారో అర్థంకావడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని, జిల్లా కలెక్టర్లపై సైతం అదే విధంగా మాట్లాడుతున్నారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీలోని ఎమ్మెల్యేలంతా తమతో టచ్లో ఉన్నారని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్.. అసెంబ్లీకి వచ్చి తన రోల్ ప్లే చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కేబినెట్లోని మంత్రుల మధ్య అభిప్రాయ భేదాలు లేవని స్పష్టంచేశారు. ఎంతో సుదీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్లతో పీకడం ఎవరితరం కాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టంచేశారు.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలి

- మాదకద్రవ్యాల నిరోధానికి కృషిచేయాలి
- అధికారులకు కలెక్టర్ సత్య శారద దిశానిర్దేశం

అక్షరదర్బార్, వరంగల్: జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి సమిష్టి కృషి చేసి యువత, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు యువత బానిస కాకుండా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా కళాశాలలు, పాఠశాల విద్యార్థి దశ నుంచి యువత మత్తుకు బానిసగా మారుతున్నదని మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో బాధ్యతగా పని చేయాలన్నారు. డీసీపీ రవీందర్ మాట్లాడుతూ.. జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధానికి పోలీస్‌శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, డీఎస్పీ సైదులు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అరవింద్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి సాంబశివరావు, ఎఫ్ ఆర్ ఓ సందీప్, జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్, అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి మురళీధరన్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

# లింగ వివక్షపై ప్రజలను చైతన్య పర్చాలి

**డిహెచ్ఎంఓ డాక్టర్ అప్పయ్య**

అక్షర దర్బార్, పరకాల : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య పరకాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నడికూడ గ్రామ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంను ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. వైద్యులు ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. లింగ వివక్ష పై ప్రజలను చైతన్యం పర్చాలని ఆదేశించారు. కార్యక్రమంలో పరకాల ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ గౌతమ్ చౌహాన్, డాక్టర్ సిరికొండ అనూహ్య సిబ్బంది పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

### తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి

అక్షర దర్బార్, తొర్రూరు: రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో పీఏసీఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామ సహాయం కిషోర్ రెడ్డితో కలిసి తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెన్నం సోమిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు కాందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటచారి, సంధ్యారాణి, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, శ్రావణ్ కుమార్, నరసింహారెడ్డి, రామలింగం, వెంకట్ రెడ్డి, సాగర్,



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

ఏపీఎం సంజీవరావు, ఏఈఓ అమని, సొసైటీ డైరెక్టర్ పాపిరెడ్డి, ఎఫ్ఈసి చైర్ పర్సన్ లక్ష్మి, ఐకెపి సీఈవో విక్రమ్, సీసీ వెంకటయ్య, నోడల్ ఆఫీసర్ ఆనంద్ బాబు, వెలుగు సంతోష్, సెంటర్ ఇన్చార్జిలు అనిల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో ఆంజనేయులు

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు.

అక్షర దర్బార్, పరకాల : ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఎంపీడీఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. విద్యార్థులు చెడు సహవాసాలతో మాదక ద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయవచ్చని ఎక్సైజ్ యస్ ఐ సులోచన తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సుష్మ , మండల వైద్యాధికారి స్థానిక యస్.ఐ, శివకృష్ణ, ఎక్సైజ్ యస్.ఐ సులోచన, మాదక ద్రవ్యాల నిర్మూలన కమిటీ సభ్యులు పద్మ, పంచాయతీ కార్యదర్శులు, యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ సర్దార్, కళాశాల లెక్చరర్లు మాధవి, లత, రవీందర్, వీర్యా, ప్రసాద్, మహిపాల్ రెడ్డి, కృష్ణ మోహన్, సునీల్ కుమార్, రాజు పాల్గొన్నారు.

## ప్రజాభవన్ ముట్టడిని జయప్రదం చేయాలి

### జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు యాకయ్య

అక్షర దర్బార్, తొర్రూరు: గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మనబోయిన యాకయ్య పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కమిటీ అధ్యక్షుడు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేస్తోందని ఆరోపించారు. 50 ఏళ్లు నిండిన గొల్ల కురుమలకు రూ.ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలకు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజ్, పెద్దబోయిన శ్రీను, కావటి అరవింద్, మురళి తదితరులు పాల్గొన్నారు.




తహసీల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న జీఎంపీఎస్ నాయకులు

## హాస్టల్స్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/శాయంపేట : వసతిగృహాల విద్యార్థులకు అందించే మెనూలో క్వాలిటీ, క్వాంటిటీ పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ, బీసీ బాలికల పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టళ్లలో సౌకర్యాలు, సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు నాణ్యతగా ఉండేలా చూడాలని, బియ్యం, సరుకులు నాణ్యత లేకుంటే తక్షణమే మార్చాలని ఆదేశించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి శైలజ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమణా రావు, సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్

### శాయంపేటలో తహసీల్దార్ తనిఖీ..

శాయంపేట మండలంలోని మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్సియల్ స్కూల్ ను తహసీల్దార్ కాల్వల సత్యనారాయణ బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో వంట గది, భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేవతి, అధ్యాపకులు, సిబ్బంది నాగరాజ్ పాల్గొన్నారు.



బియ్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

## టీటీడీ బోర్డు చైర్మన్ ను కలిసిన ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడును బుధవారం అసెంబ్లీ లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు మా(ఎమ్మెల్యే) సిఫారసు లేఖల ద్వారా స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులను అనుమతించాలని కోరారు.



## పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

అక్షర దర్బార్, నర్సింహులపేట : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కౌసల్యదేవిపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చాల్ల మధుకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తోందని అన్నారు. అనంతరం బానోతు బద్రికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశరు. కార్యక్రమంలో నాయకులు రాంరెడ్డి, గండి వెంకన్న, నరేష్, మధు, ప్రశాంత్, వీరన్న, మహేష్ పాల్గొన్నారు.



రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న చాల్ల మధూకర్, నాయకులు

# క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందుతుంది

### బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి

### వ్యాయామ క్రీడల్లో బాలాజీ విద్యార్థుల పతకాల పంట

అక్షరదర్బార్, నర్సంపేట : క్రీడలతో దేహ దారుఢ్యం పెంపొందుతుందని బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ అండ్ర రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో బాలాజీ టెక్నో స్కూల్ కు చెందిన 20 మంది విద్యార్థులు పతకాలు సాధించి చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో వారు మాట్లాడారు. లాంగ్ జంప్, జావలిన్ త్రో, రన్నింగ్, స్టాండింగ్ బ్రాడ్ జంప్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు 8 గోల్డ్ మెడల్స్, 6 సిల్వర్ మెడల్స్, 6 బ్రాంజ్ మెడల్స్ ను కైవసం చేసుకున్నారు. అండర్ 12 ఇయర్స్ విభాగంలో బి.హర్షవర్ధన్ లాంగ్ జంప్ లో, జే.హరిణి జావన్ త్రోలో, అండర్ టెన్ ఇయర్స్ విభాగంలో జావలిన్ త్రోలో చరణ్ 100 మీటర్స్ మరియు 300 మీటర్స్ రెండు విభాగాలను గోల్డ్ మెడల్స్ సాధించాడు. జావలిన్ త్రో లో బి. అఖిల్, స్టాండింగ్ బ్రాడ్ జంపింగ్ లో గౌతమ్ గోల్డ్ మెడల్స్




సాధించిన పతకాలతో విద్యార్థులు

సాధించారు. ఆటల్లో తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు భవానిచంద్, వినోద్, గోపి, శ్రీకాంత్, పార్వతి, సుమలతను కొనియాడారు. కార్యక్రమంలో రియాజుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

- **విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**
- **హన్మకొండ ఆర్డీవో రమేష్ రాథోడ్**
- **ఐనవోలు కేజీబీవీ హాస్టల్ లో తనిఖీలు..**

అక్షరదర్బార్, ఐనవోలు : సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హన్మకొండ ఆర్డీవో రమేష్ రాథోడ్ అధికారులను ఆదేశించారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం హాస్టల్ సిబ్బందికి సూచించారు. హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలోని కేజీబీవీ హాస్టల్‌ను ఆర్డీవో రమేష్ రాథోడ్ తహసీల్దార్ విక్రమ్‌కుమార్, ఐనవోలు ఎంపీడీవోతో కలిసి తనిఖీ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం హాస్టల్‌ని సందర్శించి అక్కడి విద్యార్థినులతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ గదులు, కూరగాయలు, సరుకులు, పరిసరాలను పరిశీలించారు. హాస్టల్ విద్యార్థినులకు అందిస్తున్న ఆహార పదార్థాలు, సౌకర్యాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు తాజా కూరగాయలు, ఆకు కూరలతో భోజనం వడ్డించాలని ఆదేశించారు. అదేవిధంగా మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంను తనిఖీ చేసి కార్యాలయంలో అభివృద్ధి పనులను సమీక్షించారు.



వంట గదిని పరిశీలిస్తున్న ఆర్డీవో రమేష్ రాథోడ్

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

**జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్**

అక్షర దర్బార్, నర్సింహులపేట : నర్సింహుల పేట మండలంలో కస్తూర్బా బాలికల హాస్టల్, మోడల్ స్కూల్ ను జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిని వంట సామాగ్రి నిలువల గదిని పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రం ఉండేలా చూడాలన్నారు. పిల్లల కోసం తయారు చేసిన మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించుటకు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. తనిఖీల్లో తహసీల్దార్ నాగరాజు, హెచ్ఎం ఉన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న సివిల్ సప్లయ్ అధికారి ప్రేమ్ కుమార్

# మోడీ దిశానిర్దేశం

**ప్రధానితో టీ బీజేపీ నేతల భేటీ..**



అక్షరదర్బార్, న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీతో తెలంగాణ బీజేపీ నేతలు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. తెలంగాణలో బీజేపీ పట్ల ప్రజల్లో ఉన్న సానుకూలత, సంస్థాగత మార్పులు, పార్టీ అధ్యక్షుడి ఎంపిక, రానున్న స్థానిక సంస్థల్లో అనుసరించాల్సిన వ్యూహం తదితర అంశాలపై మోడీ నేతలకు దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. మోడీతో భేటీ అనంతరం సునీల్ బన్సల్‌తో టీ బీజేపీ నేతలు భేటీ అయ్యారు.

# మాలల సింహాగర్జనను విజయవంతం చేయాలి

**తాడిచెర్లలో సింహగర్జన వాల్ పోస్టల్ ఆవిష్కరణ**

అక్షర దర్బార్ మల్హర్ : డిసెంబర్ 1న హలో మాల.. చలో హైదరాబాద్ మాలల సింహగర్జన సమావేశాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు మంథని నియోజకవర్గ కన్వీనర్ నూకల బాలయ్య, కో కన్వీనర్ బండి రాజయ్య పిలుపునిచ్చారు. గురువారం తాడిచెర్ల మండల కేంద్రంలో మాల సింహగర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. మాలల సింహ గర్జనకు అధిక సంఖ్యలో మాలలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# సిరంగి సంతోష్ కుమార్ పరామర్శ

అక్షర దర్బార్, పరకాల : బిజెపి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ తండ్రి గాజుల యాదయ్య అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ యాదయ్య చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితోపాటు బిజెపి జిల్లా నాయకులు కోడెల రామ్మూర్తి, వెన్నం పాపన్న తదితరులు పాల్గొన్నారు.



# ఖర్చుల అంచనాలు తెలపండి

*** భద్రకాళీ చెరువు పూడికతీత పనుల్లో వేగం పెంచాలి**

*** హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య**

అక్షరదర్బార్, హనుమకొండ: భద్రకాళీ చెరువు పూడికతీత పనులను వేగంగా చేపట్టాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రకాళి చెరువులో చేపట్టిన పూడికతీత పనులను వరంగల్, హన్మకొండ కలెక్టర్లు సత్య శారద, ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. భద్రకాళీ చెరువు పూడికతీత పనులకు సంబంధించిన వివరాలను సాగునీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. పూడికతీత పనులకు సంబంధించి సాగునీటి పారుదల, రెవెన్యూ, కుడా, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్లు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... భద్రకాళి చెరువు పూడికతీత పనులకు సంబంధించి సర్వే చేసి దేనికి ఎంత ఖర్చవుతుందనే వాస్తవ అంచనాలను తయారు చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పూడిక తీసిన మట్టిని డంపింగ్ చేసేందుకు స్థలాలను గుర్తించాలని ఆర్డీవోలను ఆదేశించారు. చెరువు మట్టి కావాలని దరఖాస్తు చేసుకున్న ప్రజలతో అధికారులు సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కుడా అధికారులు మూడు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తీసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించగా కలెక్టర్ ఆమోదం తెలిపారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

# బాధిత కుటుంబానికి పరామర్శ..

అక్షర దర్బార్, శాయంపేట : మండలంలోని సూర్య నాయక్ తండా గ్రామానికి చెందిన లావుడియా నాజమ్మ ఇటీవల మరణించింది. విషయం తెలుసుకున్న తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు జై బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో జర్పుల అమిత్,రాజు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జై



# మృతురాలి కుటుంబానికి పరామర్శ..

అక్షర దర్బార్, దుగ్గొండి: మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి కవిత క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్ ఓరుగంటి కవిత మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.